
బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న జడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్

## బీఆర్‌ఎస్‌లో చేరికలు

అర్వపల్లి, అక్టోబర్ 30 : అర్వపల్లి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు మామాడి బొందయ్య, కడారి నాగేంద్ర, బొబ్బిలి వెంకన్న, లక్ష్మయ్య సోమవారం జాజిరెడ్డిగూడెం జడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో సర్పంచ్ బైరబోయిన సునీతారామలింగయ్య, ఎంపీటీసీ కనుకు పద్మాశ్రీనివాస్, ఆలయ చైర్మన్ చిల్లంచర్ల విద్యాసాగర్, ఉప సర్పంచ్ ప్రభాకర్, గ్రామశాఖ అధ్యక్షుడు కడారి నరేశ్, నాయకులు కాపా వెంకటేశ్వర్‌రావు, ప్రభు, పెద్దయ్య, లింగయ్య పాల్గొన్నారు.


కొమ్మాలలో సీఎం కేసీఆర్ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేస్తున్న ఎస్సీ సెల్ నాయకులు

## తుంగతుర్తిలో దళితులందరికీ దళిత బంధుపై హర్షం

- సీఎం కేసీఆర్ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం

అర్వపల్లి, అక్టోబర్ 30 : తిరుమలగిరిలో ఆదివారం జరిగిన తుంగతుర్తి సమర శంఖారావం బహిరంగ సభలో ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌ను లక్ష మెజార్టీతో గెలిపిస్తే తుంగతుర్తి నియోజకవర్గంలోని దళితులందరికి దళితబంధు ఇస్తానని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేస్తూ సోమవారం కొమ్మాలలో బీఆర్‌ఎస్ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో సీఎం ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ కొమ్మాల నుంచి గతంలో కంటే ఎక్కువ మెజార్టీ వచ్చేలా ప్రతి దళితబిడ్డ సైనికుడిలా పని చేస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గంగాధరి వెంకటమ్మావెంకటయ్య, నాగయ్య, శ్రీను, సదులు, అర్జున్, శ్రీను, పరమేశ్, శంకర్, ముత్తయ్య, వెంకటయ్య, స్వామి, వెంకన్న పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి

## పోలింగ్ కేంద్రాల్లో ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి

- అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి

తుంగతుర్తి, అక్టోబర్ 30 : పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని తుంగతుర్తి నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ధనలక్ష్మి ఫంక్షన్‌హాల్‌లో తాసీల్దార్లు, ఎంపీఓ, కార్యదర్శులు, ఎంఈఓలతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లో కరెంట్, వాటర్, కుర్చీలు, బెంచీలు, ట్యూబ్ లైట్లు, వీల్‌చైర్లు, బాత్‌రూమ్స్, మంచినీటి సౌకర్యం అందుబాటులో ఉండేలా అధికారులు ఎల్లవేళలా పర్యవేక్షించాలన్నారు.

## మున్నూరుకాపు మహాసభ జిల్లా కమిటీ ఎన్నిక

యాదగిరిగుట్ట, అక్టోబర్ 30 : రాష్ట్ర మున్నూరు కాపు మహాసభ రాష్ట్ర కార్యవర్గ సమావేశం సోమవారం పట్టణంలోని సంఘం భవనంలో నిర్వహించారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మనికొండ వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి మంగళాపురం లక్ష్మణ్ సమక్షంలో జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సుంకరి శెట్టయ్య, ప్రధాన కార్యదర్శిగా గంగసాని నవీన్, ఉపాధ్యక్షుడిగా తాడేం రమేశ్, సహాయ కార్యదర్శిగా పలుగుల శ్రీనివాస్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో మున్నూరు కాపు మహాసభ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పలుగుల శ్రీనివాస్, కొండూర్ వినోద్‌కుమార్, ఉపాధ్యక్షుడు మనికొండ రమేశ్, ప్రతినిధులు మాణిక్ ప్రభు, శ్రీనివాస్ పాల్గొన్నారు.


నూతన కార్యవర్గాన్ని సన్మానిస్తున్న రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రావు

# తెలంగాణ పథకాలు దేశానికే ఆదర్శం

- దళిత బంధు ప్రవేశపెట్టడం విప్లవాత్మక చర్య
- రైతు బంధు, రైతు బీమా సీఎం కేసీఆర్ దార్శనికకు నిదర్శనం
- బీఆర్‌ఎస్ ప్రజల మనసుల్లో నాటుకుపోయింది
- తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరి గౌరీశంకర్


విలేకరులతో మాట్లాడుతున్న జూలూరి గౌరీశంకర్

అర్వపల్లి, అక్టోబర్ 30 : దేశంలోని గర్వించదగ్గ గొప్ప పథకాలను సీఎం కేసీఆర్ తెలంగాణలో అమలు చేశారని తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరి గౌరీశంకర్ అన్నారు. సోమవారం అర్వపల్లిలో విలేకరులతో ఆయన మాట్లాడారు. ఒకనాటి వీర తెలంగాణలో భూ పోరాటాల పర్యావసనంగానే దేశంలోనే పాలకులు భూ సంస్కరణల అమలుకు శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. ఈ ఎన్నికల సమయంలో గతాన్ని గత పోరాటాల నేపథ్యాన్ని ఆయన నెమరు వేసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ తరువాత దేశ చరిత్రలోనే ఎవరూ చేయలేని పని దళిత బందు పథకాన్ని సీఎం కేసీఆర్ పెట్టడం విప్లవాత్మక చర్య అని కొనియాడారు. గతంలో భూ సంస్కరణలు జరిగినా.. రైతు మాత్రం పురుగుల మందు తాగి ఆత్మహత్యలు చేపసుకునే పరిస్థితి ఉండేదని, ఏ పాలకులు పట్టించుకోలేదన్నారు. సీఎం కేసీఆర్ దార్శనిక ఆలోచనతో అన్నం పెట్టే రైతుకు అండగా నిలిచి రైతు బంధు, రైతు భీమా పథకాలు తీసుకురావడం మామూలు విషయం కాదన్నారు. చెరువులు ఎండిపోయిన దుస్థితి నుంచి.. వేసవిలో కూడా నిండుకుండలా మారేలా చేశారని చెప్పారు. గ్రామాల్లో పేదల బతుకులు కూడా పచ్చబడుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్నది సాంస్కృతిక పునర్జీన ఉద్యమమని, ఈ ఎన్నికల్లో ప్రజలు ఓటును చైతన్యవంతంగానే ఆలోచించి వేస్తారని చెప్పారు. బీఆర్‌ఎస్ అంటే తెలంగాణ భావన కలిగిన పార్టీ అని ప్రజల మనసుల్లో నాటుకుపోయిందన్నారు. తెలంగాణ స్వీయ రాజకీయ అస్తిత్వంతో ముందుకు సాగుతున్న బీఆర్‌ఎస్ గెలిచి నిలిచి తీరుతుందని జూలూరి పేర్కొన్నారు. ఆయన వెంట దడిపెల్లి వెంకట్ ఉన్నారు.


చిల్పకుంట్లలో ప్రచారం నిర్వహిస్తున్న జడ్పీటీసీ దామోదర్‌రెడ్డి

# అభివృద్ధిని చూసి ఓటెయ్యాలి

- జడ్పీటీసీ దామోదర్‌రెడ్డి


భగవాన్‌తండాలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి

నూతనకల్ , అక్టోబర్ 30 : గ్రామాలు, పట్టణాల్లో జరిగిన అభివృద్ధిని చూసి బీఆర్‌ఎస్‌కు ఓటెయ్యాలని జడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని చిల్పకుంట్లలో బీఆర్‌ఎస్‌ను గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కార్యకర్త బీఆర్‌ఎస్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గడప గడపకు వెళ్లి వివరించాలని సూచించారు. అసెంబ్లీ ఎన్నికల్లో గాదరి కిశోర్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ కొంపెల్లి రాంరెడ్డి, బిక్కి బుచ్చయ్య, పులుసు లింగమల్లయ్య, బత్తుల విద్యాసాగర్, బత్తుల విజయ్‌కుమార్, పులుసు వెంకన్న బత్తుల సురేశ్, సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

### బీఆర్‌ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం

మద్దిరాల : మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమాల్లో రైతు బంధు సమితి జిల్లా కో ఆర్డినేటర్ ఎస్‌ఏ రజాక్, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గాదరి కిశోర్ గెలుపు ఖాయం

- బీఆర్‌ఎస్‌వీ మండల ఉపాధ్యక్షుడు నరేందర్‌గౌడ్

అడ్డగూడూరు, అక్టోబర్ 30 : తిరుమలగిరిలో ఆదివారం జరిగిన సీఎం కేసీఆర్ సభతో ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ గెలుపు ఖాయమైందని బీఆర్‌ఎస్‌వీ మండల ఉపాధ్యక్షుడు కమ్మంపాటి నరేందర్‌గౌడ్ అన్నారు. మండలంలోని చౌళ్ల రామారంలో సోమవారం విలేకరులతో ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే బీఆర్‌ఎస్‌ను గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ఆయన వెంట నాయకులు తోట నవీన్‌కుమార్, తోట ఉమేశ్‌రెడ్డి, తోట సాకేత్‌రెడ్డి ఉన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న నరేందర్‌గౌడ్

## కొత్త ప్రభాకర్‌రెడ్డిపై దాడి హేయం

- బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి

మోత్కూరు, అక్టోబర్ 30 : దుబ్బాక అసెంబ్లీ పరిధిలో ప్రచారం చేసుకుంటున్న ఎంపీ, బీఆర్‌ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై కత్తితో దాడి చేయడం హేయమైన చర్య అని ఆయిల్ ఫెడ్ చైర్మన్, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి అన్నారు. సోమవారం మోత్కూరులో విలేకరులతో ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో హింసకు తావులేదన్నారు. ప్రభాకర్‌రెడ్డిపై హత్యాయత్నంతో ప్రమేయం ఉన్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.


పాటిమట్లలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న తాసీల్దార్ రాంప్రసాద్

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

మోత్కూరు, అక్టోబర్ 30 : మండలంలోని పాటిమట్లలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తాసీల్దార్ రాంప్రసాద్ సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి యాదయ్య, ఎంపీడీఓ మనోహర్‌రెడ్డి, ఏపీఎం వెంకటేశ్వర్లు, ఏపీఓ కరుణాకర్, ఏఈఓ అశోక్ పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్‌కు నేడు సెలవు

తిరుమలగిరి, అక్టోబర్ 30 : తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్‌కు మంగళవారం సెలవు ప్రకటించినట్లు మార్కెట్ కార్యదర్శి శ్రీధర్ తెలిపారు. సోమవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ మార్కెట్‌కు ధాన్యం ఎక్కువ మొత్తంలో రావడంతో కాంటాలు వేయాల్సి ఉండగా.. సెలవు ప్రకటించామని తెలిపారు. బుధవారం ఉదయం 5 గంటల నుంచి 10 గంటల వరకు మాత్రమే మార్కెట్ గేట్లు తీయబడతాయని, రైతులు సకాలంలో మార్కెట్‌కు ధాన్యం తీసుకురావాలని కోరారు. కాగా సోమవారం 36,993 బస్తాల ధాన్యం వచ్చినట్లు తెలిపారు. క్వింటాకు గరిష్ట ధర రూ.2,289, కనిష్ట ధర రూ.1,910, మోడల్ ధర రూ.2,159 పలికినట్లు చెప్పారు.